



సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com


బుధవారం 28 ఆగస్టు 2024

పేజీలు 8




# ఈ యుద్ధానికి ముగింపు ఎలా..?


## DSC/TET ENGLISH ★ SSC, RRB REASONING




ఎకానమి




కరెంట్ అఫైర్స్




TET/DSC జాగ్రఫీ

సూర్య

బుధవారం 28 | ఆగస్టు | 2024

# భగవద్గీత: ఇది ఒక జీవనసారం

ఆగస్టు 26
శ్రీ కృష్ణ జన్మాష్టమి
సందర్భంగా

**రామాయణ, మహాభారత, భాగవతాలు, బైబిల్, ఖురాన్ : ఇవన్నీ మానవ జీవనానికి పునాదులు. ఇవన్నీ మానవుడు ఉన్నతంగా జీవించే విధానం గురించి మాత్రమే చెపుతాయి. ఇవి పేరుకి మతగ్రంథాలు కావచ్చు గాని, నిజానికి మానవతా గ్రంథాలు. మనిషికి ధైర్యాన్నిచ్చే అభయహస్తాలు. రెండు రోజుల క్రితం మనం శ్రీకృష్ణ జన్మాష్టమి జరుపుకున్నాము. ఈ సందర్భంగా శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన భగవద్గీత యొక్క జీవనసారం కొంత తెలుసుకుందాం!**

మన గీతను మార్చేది భగవద్గీత. ఒక పక్క మహాభారతయుద్ధం జరుగుతున్నపుడు అర్జునుడికి శ్రీకృష్ణుడు బోధించిన జీవనసారమే భగవద్గీత. భగవద్గీత పఠనం వల్ల మనం మనలోకి వెళ్ళి జర్నీ చేస్తాము. ఆత్మ పరిశీలన చేసుకుంటాము. సుమారు ఐదువేల సంవత్సరాల క్రితం మానవజాతి ఉద్ధరణకు కృష్ణ భగవానుడు ద్వారా అర్జునుడికి చెప్పించిన పర్సనాలిటీ గైడ్ భగవద్గీత. మొత్తం 700 భగవద్గీత శ్లోకాల్లో సృష్టిలోని మానవజాతికి దేవుడు చెప్పాల్సిన విషయాలన్నీ క్రోడీకరించబడి ఉన్నాయి.

ఆదిమానవుడికి పర్సనాలిటీ గైడ్ అనేది లేదు. కానీ కాలగమనంలో స్పృహ, ఊహ రెండూ పెరిగి అతని జీవితంలో మార్పులు, చేర్పులు వచ్చిన తర్వాత ఒక దేవుడి అవసరం అయింది. ఆ దేవాధిదేవుడిని ఒక శాసనకర్తగా, రక్షకుడిగా ఏర్పాటుచేసుకోవడం ప్రారంభమయింది. వ్యవసాయ సమాజాలు ప్రారంభమయిన తదుపరి భూమికి విలువ పెరిగి, నేను, నాది అనే ఆస్థి భావన ప్రారంభమైనది. ఎప్పుడయితే పంటలు పండించడం ప్రారంభమయిందో నీటి విలువ పెరిగింది. అందుకనే కదా మహాభారత యుద్ధం కన్నా చాలా రోజుల ముందు మన దేశంలో రావీ, సింధూ జలాల కొరకు దశరాజు గణ యుద్ధం జరిగింది. ముఖ్యంగా రావీ నదీ జలాల కొరకు కురు, పురు, భరత, యదు, త్రుత్స్యు, మత్స్యులు, అనులు, ఫక్తులు, క్రివ్యులు లాంటి తెగల మధ్య భీకర పోరు జరిగింది. చివరకు భరత, పురుతెగలు కలిసి కురుగణం అయింది. ఈ కురుగణం కొంతకాలానికి తమ దాయాదులైన పాండవులతో భూమి కొరకు చేసుకున్న యుద్ధమే మహాభారత యుద్ధం. హర్యానా, పంజాబ్ పరిధిలోని కురుక్షేత్ర వద్ద సారవంతమైన గంగా పరీవాహక ప్రాంతం కొరకు మహాభారత యుద్ధం జరిగింది. ఎంతగా అంటే మనందరికీ తెలుసు, సూది మొన మోపినంత భూభాగం ఇవ్వటానికి నిరాకరించినందున 18రోజుల మహాభారత యుద్ధం జరిగింది. అది 18 భాగాలుగా చెప్పబడింది.

యుద్ధరంగంలో భీకర శత్రుశేషపు తలలు తెగి పడుతూ వెచ్చటి ఊపిరుల వేడి రక్తాన్ని నేలమాతకు బలి ఇస్తూ విగత జీవులుగా మారిపోతున్న స్మశానరణంలోంచి శోకం శ్లోకంగా మారి భగవద్గీత పురుడు పోసుకుంది. మానవజాతికి అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ మహా భారతయుద్ధం ఒక ఎమోషన్. ఈ యుద్ధంతో కనెక్ట్ కాని మనుషులు ఉండరు. ఎప్పుడో మహాభారతయుద్ధం జరిగిందట అనేది కాకుండా మహాభారత యుద్ధపు ప్రతి పాత్ర నేటి మనుషుల్లో పరకాయ ప్రవేశం చేసి ఉంది. మనుషుల ఎమోషన్స్‌ని ఇంత బాగా ఒడిసి పట్టినది మహాభారత గ్రంథం తప్ప ఇంకేదీ లేదు.

అసలు మహాభారతయుద్ధం వల్లే భగవద్గీత పుట్టింది.

**నీ వాళ్ళు, నావాళ్ళు అని ఎవరూ ఉండరు, ఉండేది ధర్మం మాత్రమే. ఆ ధర్మానికి విఘాతం కలిగినపుడు బంధువులూ లేరు, బయటివారూ లేరు. అందరూ ఒకటే.. నిలబడవలసినది ధర్మం..! అంటూ గుర్తుచేసింది మనకు మహాభారత యుద్ధంలోని భగవద్గీత. శాంతి సమయంలో మనం సోమరితనంతో బద్ధకంగా ఉండవచ్చు. యుద్ధం మనలో చురుకుదనాన్ని పురికొల్పుతుంది. మీకొక విషయం తెలుసా...? జీవితంలో ఉన్న మంచి విషయాలన్నీ ముందుగా యుద్ధం ద్వారానే లభించాయి.**



నీ వాళ్ళు, నావాళ్ళు అని ఎవరూ ఉండరు, ఉండేది ధర్మం మాత్రమే. ఆ ధర్మానికి విఘాతం కలిగినపుడు బంధువులూ లేరు, బయటివారూ లేరు. అందరూ ఒకటే.. నిలబడవలసినది ధర్మం! అంటూ గుర్తుచేసింది మనకు మహాభారత యుద్ధంలోని గీత. మీకొక విషయం తెలుసా? జీవితంలో ఉన్న మంచి విషయాలన్నీ ముందుగా యుద్ధం ద్వారానే లభించాయి. నేడు భూమి అంతా రోడ్లు, హైవేలతో నిండి ఉందంటే కారణం యుద్ధమే. యుద్ధ సన్నద్ధం కోసం మనిషి ఏర్పాటు చేసుకున్నవే పెద్ద పెద్ద రోడ్లు మరియు హైవేలు. అంతేగాని ఇద్దరు స్నేహితులు కలవడానికో లేదా సుదూర ప్రాంతంలో ఉన్న స్త్రీ పురుషులు వివాహం చేసుకోవడం కొరకో రహదారులు వేయలేదు. యుద్ధాల కొరకే రహదారులు వేసి పరస్పరం పయనం అయినారు. ఈ రోజున మనం నగరాలలో ఆకాశ హార్మ్యాలను చూస్తాం. ఇవన్నీ కోట గోడలు కట్టే క్రమంలో వచ్చాయి. కోటల ఏర్పాటుకు కారణం యుద్ధమే. కోటల నిర్మాణాల అనంతరం క్రమేపి గొప్పగొప్ప నివాస భవనాలు వచ్చాయి. ఈ ఆకాశ హార్మ్యాలు యుద్ధాల యొక్క వారసులు. మనం అపుడపుడు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో చూసినపుడు అంటుంటాం, ఒక్కో ఇల్లు ఒక్క కోటలాగా ఉందని. ఇది నిజమే కదా!

మహాభారతయుద్ధం మనిషిలోని నిద్రాణమయి ఉన్న శక్తులను సమీకరించింది. మేల్కొనేలా చేసింది. శాంతి సమయంలో మనం సోమరి, బద్ధకంగా ఉండవచ్చు. అయితే యుద్ధం భిన్నం అయినది. యుద్ధం మన చురుకుదనాన్ని పురికొల్పుతుంది. అసాధారణంగా ఉండేలా చేస్తుంది. కనుకనే యుద్ధ కాలంలో మనిషి మెదడు సాధారణం కంటే ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తుంది. ఘనమయిన ముందడుగు వేస్తుంది. అంటే ఇక్కడ నేను యుద్ధాన్ని సమర్థించడం లేదు. కానీ మనం ప్రతినిత్యం ఎదుర్కొనే టెన్షన్‌లు, విపరీత ఒత్తిడులు ఒకరకమయిన మానసిక ఘర్షణలను ఎదుర్కొనవలెనంటే మనలోని అంతర్గత శక్తులను అసాధారణంగా పని చేయించాల్సిందే అంటూ మహాభారత యుద్ధం మనకు బోధిస్తుంది.

మహాభారత యుద్ధం జరిగి సుమారుగా ఐదువేల సంవత్సరాలయింది. అనంతరం నేటి వరకు అలాంటి పెద్ద యుద్ధాన్ని మనం చూడలేదు. చేయలేదు. చరిత్రలో ఒకటి గమనించండి. నన్ను తప్పు పట్టకండి. గొప్పయుద్ధాలు చేసిన దేశాలన్నీ నేడు అభివృద్ధిలో కష్టపడే తత్వంతో అకాశాన్నంటాయి. ఉదాహరణకు మొదటి ప్రపంచ యుద్ధపు జర్మనీ కన్నా రెండో ప్రపంచయుద్ధం అనంతరమే జర్మనీ అత్యంత శక్తివంతమయిన దేశంగా ఎదిగింది. ఇదంతా ఇరవై సంవత్సరాల స్పాన్‌లోనే జరిగింది. ఇక జపాన్ విషయానికొస్తే రెండో ప్రపంచయుద్ధ కాలంలో తీవ్ర వినాశనానికి గురయింది. కానీ ఆశ్చర్యకరంగా జపాన్ నేడు ప్రపంచం లోనే నెంబర్‌వన్‌గా ఉంది. కొన్ని సంవత్సరాల క్రితం అణుబాంబులు పడిన దేశమా ఇది అని మనం ఆశ్చర్యపడతాం. అంటే యుద్ధాల వల్ల జనాల్లో కసి పెరిగి తమ దేశాభివృద్ధికి కష్టిస్తారు. యుద్ధం అంతులేని వినాశనమే, కాదనను, కానీ అంతకు ముందే మనం చెప్పుకున్నట్లు శోకం నుండి శ్లోకం పుడుతుంది.

చరిత్ర ప్రతి మలుపులో మనం విదేశీయులతో పోరాడాల్సి వచ్చింది. హూణులతో పోరాడం, ఛెంఘిజ్ ఖాన్‌తో పోరాడం, బ్రిటీషర్స్‌తో పోరాడం. భారతదేశ చరిత్ర యావత్తు మనం ఎవరితో ఒకరితో పోరాడుతూనే ఉన్నాం. లేకపోతే మనతో మనం పోరాడుకున్నాం. ఉదాహరణకు సముద్రగుప్తుడిని ఇండియన్ నెపోలియన్ అంటాం. మరి ఎందుకు నెపోలియన్‌ని ఫ్రాన్స్ సముద్రగుప్త అనరు? ఆలోచించండి. నిజానికి ఇక్కడ ఇంకో ప్రశ్న. సముద్రగుప్తుడు ముందా? కాల క్రమంలో నెపోలియన్ ముందా? సముద్రగుప్తుడే ముందు కదా! కనుక నెపోలియన్ మన సముద్రగుప్తుడి పేరు పెట్టుకోవాలా? లేదా సముద్రగుప్తుడికి ఫ్రాన్స్ నెపోలియన్ పేరు పెట్టాలా ఆలోచించండి. ఇంకా విచిత్రం ఏమిటంటే, మనలను ఎవరైతే ఏలారో, వారి కొరకు మనం మన మనసు విశాలం చేసుకొని రక్తం చిందించాము.

ఇదే విషయాన్ని శ్రీకృష్ణుడు అర్జునుడితో 'నీవు ఎవరినైనా చంపగలవు అంటే అది నీ పిచ్చితనం. అలానే నీ వాళ్ళని రక్షించగలవు అనేది కూడా పొరపాటు. నీవు చంపాలి అని అనుకునే వారంతా ఇప్పటికే మానసికంగా మరణించారు. వారు ఊరికినే చావు కొరకు ఎదురుచూస్తున్నారు. అర్జునా నీవు మహాభారతయుద్ధం అనే నాటకంలో ఒక పాత్ర మాత్రమే. నావారు, నీవారు అని ఎవరూ ఉండరు 'అర్జునా!' అంటూ శ్రీకృష్ణుడు వేదాంతం చెప్పడం జరిగింది.

మనం కూడా బతికి ఉన్నపుడు నేలపై పడి ఇదంతా నాదే అని పోగేసుకుంటాం. వీళ్ళందరూ నావాళ్ళే అని అనుకుంటాం. కానీ మనం కష్టంలో ఉన్నపుడు అయిన వాళ్ళెవరో, కానివాళ్ళెవరో ఇట్టే తెలిసిపోతుంది. ఈ భూమిపై మనమే పర్మినెంట్ కానపుడు మిగిలిన బంధాలన్నీ నాటకాలే కదా!



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## 11 వేల అంగన్‌వాడీ పోస్టులు

తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో త్వరలో దాదాపు 11 వేల అంగన్‌వాడీ టీచర్, మినీ అంగన్‌వాడీ టీచర్, అంగన్‌వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడనుంది. తెలంగాణలోని మొత్తం 35,700 అంగన్‌వాడీ కేంద్రాల్లో కొత్తగా 15 వేల వరకు నర్సరీ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆంగ్ల బోధన, ఇతర అంశాలపై ఇప్పటికే శిక్షణ కూడా పూర్తి చేశారు. ప్లే స్కూళ్లను ప్రాథమిక పాఠశాలల ప్రాంగణాల్లోనే నిర్వహిస్తారు. ఈ నియామకాలకు సంబంధించి మార్గదర్శ కాలు త్వరలో జారీ అయ్యే అవకాశం ఉంది. మెయిన్ అంగన్‌వాడీ టీచర్, మినీ అంగన్‌వాడీ టీచర్, అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులను ఆయా జిల్లాల్లో ఖాళీల ఆధారంగా భర్తీ చేస్తారు. టీచర్‌తో పాటు హెల్పర్లుగా ఎంపికయ్యేవారు కనీసం పదోతరగతి/ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలంటే జనరల్, బీసీ అభ్యర్థుల వయసు 21 నుంచి 35 వరకు ఉండాలి. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. స్థానికంగా స్థిర నివాసం కలిగి వివాహిత మహిళలు మత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. విద్యార్హతల్లో సాధించిన మార్కులు, ఇంటర్వ్యూ, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఈ పోస్టులకు ఎలాంటి రాత పరీక్ష నిర్వహించరు. అంగన్‌వాడీ టీచర్‌లకు నెలకు రూ.12,500 , హెల్పర్‌కు రూ.8,000 జీతంగా చెల్లిస్తారు.

## ఆర్‌ఆర్‌బీలో 14,298 టెక్నీషియన్ పోస్టుల భర్తీ

వివిధ రైల్వే జోన్లలో 9,144 టెక్నీషియన్ పోస్టులకు గత మార్చిలో ఆర్‌ఆర్‌బీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పోస్టులను భారీగా పెంచుతు రైల్వే శాఖ అధికారిక ప్రకటన వెలువరించింది. దేశ వ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో 40 కేటగిరీల్లో మొత్తం 14,298 టెక్నీషియన్ పోస్టులను భర్తీ చేయనున్నాయి. జోన్ల వారీగా ఖాళీల వివరాలు కూడా వెల్లడించింది. సికింద్రాబాద్ రైల్వే జోన్‌లో 959 ఖాళీలు ఉన్నాయి. ఈ పోస్టులకు ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ పూర్తికాగా త్వరలో ప్రాధామ్యాల నమోదుకు అవకాశం కల్పించనున్నట్లు ఆర్‌ఆర్‌బీ తన ప్రకటనలో పేర్కొంది.

ఈ పోస్టులకు కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్‌లో ఆన్‌లైన్ విధానంలో రాత పరీక్షలు నిర్వహిస్తారు.

**రాత పరీక్ష లోని విభాగాలు..**

టెక్నీషియన్ గ్రేడ్-I పోస్టులకు జనరల్ అవేర్‌నెస్ విభాగం నుంచి 10 ప్రశ్నలకు 10 మార్కులు, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ విభాగం నుంచి 15 ప్రశ్నలకు 15 మార్కులు, బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం నుంచి 20 ప్రశ్నలకు 20 మార్కులు, మ్యాథమెటిక్స్ విభాగం నుంచి 20 ప్రశ్నలకు 20 మార్కులు, బేసిక్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం నుంచి 35 ప్రశ్నలకు 35 మార్కుల చొప్పున ప్రశ్నలు వస్తాయి. టెక్నీషియన్ గ్రేడ్-III పోస్టులకు మ్యాథమెటిక్స్ విభాగం నుంచి 25 ప్రశ్నలకు 25 మార్కులు, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ విభాగం నుంచి 25 ప్రశ్నలకు 25 మార్కులు, జనరల్ సైన్స్ విభాగం నుంచి 40 ప్రశ్నలకు 40 మార్కులు, జనరల్ అవేర్‌నెస్ విభాగం నుంచి 10 ప్రశ్నలకు 10 మార్కులు అంశాలపై ప్రశ్నలు వస్తాయి. గంటన్నర వ్యవధిలో పరీక్ష రాయాలి. మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుంది.



# ఈ యుద్ధానికి ముగింపు ఎలా...?

**భారత ప్రధాని మోదీ యూరప్ పర్యటనలో భాగంగా పోలాండ్, ఉక్రెయిన్‌లను సందర్శించటం ప్రపంచ దేశాలను ఆకర్షించింది. ఓవైపు భీకర యుద్ధం జరుగుతుండగా, బాంబుల మోతలో అత్యంత ప్రమాదకర పరిస్థితుల మధ్య శాంతి సందేశాన్ని మోసుకెళ్లి సాహసోపేతమైన పర్యటన చేశారు మోదీ. ఉక్రెయిన్, రష్యా యుద్ధ ముగింపుకు మోదీ చూపిన చొరవకు అంతర్జాతీయంగా ప్రశంశలు లభించాయి. ఈ పర్యటన ద్వారా భారత్ ఎవరికీ అనుకూలం లేదా వ్యతిరేకం కాదని అటు రష్యాకు, ఇటు అమెరికా ఆధ్వర్యంలోని పాశ్చాత్య దేశాలకు స్పష్టం చేసారు. శాంతిస్థాపనకు భారతదేశం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందనే బలమైన సందేశాన్నిచ్చారు.**

నాటోలో చేరాలన్న ఉక్రెయిన్ నిర్ణయాన్ని నిరసిస్తూ రష్యా దాడులతో ప్రారంభమైన రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం గత 3 సంవత్సరాలుగా కొనసాగుతూ అపార నష్టం కలిగించింది. కనీవినీ ఎరుగని ఆస్తినష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా భారీగా జరిగింది. యుద్ధాన్ని చర్చల ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని మోదీ యూరప్ పర్యటన ద్వారా భారత్ తెలియజేస్తోంది.

భారత ప్రధాని మోదీ యూరప్ పర్యటనలో భాగంగా పోలాండ్, ఉక్రెయిన్‌లను సందర్శించారు. మొదటగా రెండు రోజులు పోలండ్‌లో పర్యటించిన ప్రధాని మోదీ.. అక్కడి నుంచి ఉక్రెయిన్ చేరుకున్నారు. రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య సుదీర్ఘకాలంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాని ఉక్రెయిన్ పర్యటనకు వెళ్లడం చర్చనీయాంశం అయ్యింది. యుద్ధ భూమిలో ఏ సమస్యా పరిష్కారం కాదని భారత్ గట్టిగా నమ్ముతున్నదని, ఉక్రెయిన్‌లో శాంతి, సుస్థిర పరిస్థితులు పునరుద్ధరించడానికి అవసరమైన సహకారాన్ని అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని భారత ప్రధాని మోదీ అన్నారు.

**చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలి**

ఉక్రెయిన్‌లో పర్యటించిన మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి పునఃస్థాపన కోసం జరిగే ప్రయత్నంలో క్రియాశీలక పాత్ర పోషించేందుకు భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. ఇంకెంత మాత్రమూ సమయం వృథా చేయకుండా కూర్చుని మాట్లాడు కోవాలని యుద్ధానికి ముగింపు పలకాలని రష్యా, ఉక్రెయిన్‌లకు పిలుపునిచ్చారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ తటస్థంగా కాకుండా, శాంతివైపు ఉందని మోదీ చెప్పారు. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకూ పరిష్కారం దొరకదని, చర్చలు, దౌత్యం ద్వారానే దేనికైనా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా శాంతి నెలకొల్పేందుకు అన్ని విధాలుగా సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మోదీ స్పష్టం చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో జులైలో మోదీ జరిపిన చర్చల వివరాలను జెలెన్‌స్కీకి వివరించారు.

**నాలుగు ఒప్పందాలు**

జెలెన్‌స్కీతో భేటీలో ఇరు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరినట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. పలు అంశాల్లో పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు వాణిజ్యం, ఆర్థిక అంశాలు, రక్షణ రంగం, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం, విద్య అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధానికి సంబంధించే ఎక్కువ చర్చ జరిగింది.

**ఇది ఓ చారిత్రక పర్యటన**

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ భారత ప్రధాని మోదీ పర్యటనను ప్రశంసించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన ఉక్రెయిన్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఓ చారిత్రక పర్యటన అని కొనియాడారు. ప్రధాని పర్యటనతో రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయన్నారు జెలెన్‌స్కీ.

రెండు దేశాల మధ్య శాంతి కోసం అన్ని ప్రయత్నాలు మోదీ చేస్తున్నారు కాని.. పుతిన్ శాంతి కోరుకునే మనిషి కాదన్నారు. అదే సమయంలో తమ భూభాగాన్ని వదులుకోడానికి కూడా సిద్ధంగా లేమన్నారు. ఇక రష్యాతో శాంతి చర్చలకు భారత్ వేదిక అయితే తప్పకుండా అక్కడకు వస్తామని జెలెన్‌స్కీ ప్రకటించారు.

ఉక్రెయిన్‌పై పుతిన్ చేస్తున్న నిజమైన యుద్ధాన్ని భారత్ గుర్తించడం ప్రారంభించిందని తాను భావిస్తున్నట్లు జెలెన్‌స్కీ చెప్పారు. మీది పెద్ద దేశం. మీ ప్రభావం కూడా చాలా పెద్దగా ఉంటుంది. మీరు పుతిన్‌ను, వారి ఆర్థిక వ్యవస్థను ఆపవచ్చున్నారు. చమురుకు సంబంధించి భారతదేశం, రష్యా మధ్య చాలా ముఖ్యమైన ఒప్పందాలు ఉన్నాయని జెలెన్స్కీ గుర్తు చేశారు. భారత్ రష్యాతో వాణిజ్యాన్ని తగ్గించుకొని ఆంక్షలు విధించటం ద్వారా రష్యాను కట్టడి చేయాలని సూచించారు. ఉక్రెయిన్ జైలులో భారతీయ పౌరులు ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా ఉంటే వారిని విడుదల చేసి వెంటనే ప్రధాని మోదీకి తెలియజేస్తానని చెప్పారు.

**పలు ఒప్పందాలపై సంతకాలు**

మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా కీవ్‌లో భారతీయ కంపెనీలను కూడా ప్రారంభించవచ్చని జెలెన్స్కీ తెలిపారు. ఈ క్రమంలో ఉక్రెయిన్ నేరుగా భారతదేశంతో ఒప్పందానికి సిద్ధంగా ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు చెప్పారు. అలాగే భారతదేశంలో కూడా తమ కంపెనీలను తెరవడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వ్యవసాయం, ఆహార పరిశ్రమ, వైద్యం, సంస్కృతి రంగాలలో సహకారం కోసం రెండు దేశాలు పలు ఒప్పందాలపై సంతకాలు చేశాయి.

ప్రపంచ వ్యాప్తంగా సన్ ఫ్లవర్ ఆయిల్ ఎగుమతిలో ఉక్రెయిన్‌దే అగ్రస్థానం. యుద్ధం ఫలితంగా పంట సాగు తగ్గటంతో పాటు ఎగుమతులు నిలిచిపోయాయి. భారత్ ఉక్రెయిన్ మధ్య ఎగుమతులు 23 శాతం దిగుమతులు 17 శాతం తగ్గి పోయాయి. వీటిని మరలా పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీని భారతదేశాన్ని సందర్శించాలని ఆహ్వానించారు. 1992 తర్వాత తొలిసారిగా ప్రధాని ఉక్రెయిన్‌కు వెళ్లారు. దీంతో మూడు దశాబ్దాల తర్వాత ఉక్రెయిన్‌లో పర్యటించిన తొలి భారత ప్రధానిగా మోదీ రికార్డు సృష్టించారు.



**అమెరికా స్పందన**

ప్రపంచశాంతికి ప్రమాదంగా మారిన ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపుకు భారత్ చొరవ తీసుకోవాలని అమెరికా ఆశిస్తోంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ పర్యటనపై అమెరికా స్పందిస్తూ ప్రపంచ దేశాలు మోదీ పర్యటనపై ఆసక్తి కనబరుస్తున్నాయని, ఈ పర్యటనతో శాంతి కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఫలితం రావాలని ఆకాంక్షించింది. ఈ పర్యటన ద్వారా రష్యా, ఉక్రెయిన్ సంఘర్షణకు ముగింపు పలికినట్లయితే.. అది ప్రపంచ శాంతికి తోడ్పడుతుందని అమెరికా భద్రతామండలి అధికార ప్రతినిధి జాన్ కిర్బీ అన్నారు.

**ఈ యుద్ధానికి ముగింపు ఎలా....?**

గత 3 సంవత్సరాలుగా జరుగుతున్న యుద్ధం ఇరుదేశాలలో వినాశనాన్ని సృష్టించింది. ఆర్థికంగా కుదేలైన రష్యాపై విజయం సాధించాలని అమెరికా నాటో ద్వారా ఉక్రెయిన్‌కు అన్ని విధాలుగా తోడ్పాటును అందించింది. ఆయుధాలతో పాటు ఆర్థిక సాయం అందించింది. కానీ రష్యా పై విజయం అంత త్వరగా సాధ్యం కాదని గ్రహించటానికి చాలా సమయం పట్టింది. యుద్ధాన్ని ఎలా ఆపాలని తెలియక ఇప్పుడు తలపటుకొంటోంది. గత ఫిబ్రవరిలో చైనా శాంతి సాధనకు ప్రతిపాదనలు చేసింది. కానీ అవి రష్యాను సమర్థించేవిగా ఉన్నాయని విమర్శతో పెద్దగా ప్రభావం చూపలేదు. గతనెలలో మోదీ రష్యా పర్యటనలో సైతం పరస్పర చర్చల ద్వారా శాంతి సాధ్యమని చెప్పారు. ఇప్పుడు ఉక్రెయిన్ పర్యటనలో సైతం ఆ దేశాధినేతకు చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అందుకు భారతదేశం మధ్యవర్తిత్వ పాత్ర పోషించడానికి సిద్ధమని పేర్కొన్నారు. నేడు భారతదేశం ప్రపంచంలో అత్యంత పెద్దదైన ప్రజాస్వామ్య దేశం. ప్రపంచ శాంతి సాధనలో చురుకైన పాత్ర పోషిస్తోంది. రష్యాకు మిత్ర దేశమైనా ఉక్రెయిన్ యుద్ధంపై రష్యా దాడులను ఖండించింది. భారత్ తటస్థంగానో, ఉదాసీన ప్రేక్షకుడిగానే ఉండిపోదు. ఎప్పుడూ శాంతి పక్షమే ఉంటుంది” అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తో కీవ్‌లో జరిపిన భేటీ సందర్భంగా మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్-రష్యా మధ్య శాంతి యుత పరిష్కారానికి అన్నివిధాలా సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. యుద్ధం వల్ల అనర్థమే కాని మేలు జరగదని ఇప్పటికైనా ఉక్రెయిన్, రష్యా గ్రహించి శాంతి స్థాపనకు తోడ్పడాలి. భేషజాలకు పోకుండా చర్చలు జరపాలి. అప్పుడే ఆ రెండు దేశాలలో శాంతి ఏర్పడి అభివృద్ధి దిశగా పయనించటంతో పాటు ప్రపంచ శాంతి సాధ్యమౌతుంది.



**- డా॥ వి. సతీష్**

### నేరస్తునితో ఆలింగనమా?



ఈరోజే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి చెందిన నాయకుడు ప్రపంచం లోనే అత్యంత కిరాతక నేరస్థుడిని ఆలింగనం చేసుకున్నారు. ఇది తీవ్ర నిరాశ కలిగించింది. శాంతి ప్రయత్నాలకు ఇది గట్టి ఎదురు దెబ్బ.

**- జెలెన్‌స్కీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు**


ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడుల్లో ముగ్గురు చిన్నారులు సహా 37 మంది ప్రాణాలు కోల్పోయారు. 170 మంది గాయపడ్డారు. ఆ పమయంలో భారత-రష్యా 22వ వార్షిక శిఖరాగ్ర సమా వేశంలో పాల్గొన్న మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఆలింగనం చేసుకోవటంపై **జెలెన్‌స్కీ** విమర్శించారు. ఉక్రెయిన్ పర్యటనలో మోదీ జెలెన్‌స్కీని సైతం అదేవిధంగా ఆలింగనం చేసుకున్నారు.

### మోదీ పోలాండ్ పర్యటన వివరాలు

మూడు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పోలాండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ డుజా, ప్రధానమంత్రి డోనాల్డ్ టస్క్‌లతో సమావేశమై పలు విషయాలు చర్చించారు. భారత ప్రధాని పోలాండ్ పర్యటించడం గత 45 సంవత్సరాలలో ఇదే ప్రథమం. పోలాండ్‌లో ప్రజలనుద్దేశించి మోదీ ప్రసంగించారు. యుద్ధం వినాశనానికి దారి తీస్తుందని, మానవాళికి ముప్పు అని, ఇది యుద్ధాల కాలం కాదని అన్నారు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొంటుందని ఆశిస్తున్నానన్నారు. దౌత్య మార్గం ద్వారా శాంతి సాధనకు భారతదేశం సిద్ధంగా ఉందని అన్నారు. భారతదేశం బుద్ధుని బోధనలతో పునీతమైన నేల అని పేర్కొన్నారు.

ఉక్రెయిన్ రష్యా యుద్ద సమయంలో ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారత విద్యార్థులను క్షేమంగా తరలించడంలో పోలాండ్ సాయం చేసింది. 1940లో 2వ ప్రపంచ యుద్ధ సమయంలో 6000మందికి పైగా పోలాండ్ మహిళలు, పిల్లలకు భారత్‌లో జామ్‌నగర్, కొల్హాపూర్ రాజులు ఆశ్రయం కల్పించారు. వార్సాలో జామ్ నగర్ పాలకుని స్మారకార్థం ఏర్పాటు చేసిన గుడ్ మహారాజ్ స్క్వేర్ వద్ద మోదీ నివాళులర్పించారు.

మోదీ, పోలండ్ ప్రధాని డొనాల్ట్ టస్క్ సమావేశమై ఇరు దేశాలు రక్షణ, భద్రత తదితర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తృతం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. చర్చల అనంతరం మోదీ-టస్క్ సంయుక్తంగా ఐదేండ్ల కార్యాచరణ ప్రణాళిక (2024-2028)ను ఆవిష్కరించారు. భారత్, పోలాండ్ తమ ద్వైపాక్షిక సంబంధాలను తాజాగా ‘వ్యూహాత్మక భాగస్వామ్యం’స్థాయికి ఉన్నతీకరించుకు న్నాయి. రక్షణ, వాణిజ్యం, వ్యవసాయ సాంకేతికత, ఇంధనం, హరిత సాంకేతికతలు, మౌలిక వసతులు, గనులు, ఔషధాలు తదితర రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకోవాలని తీర్మానించుకున్నాయి. ఇందుకోసం ఐదేళ్ళ కాలానికి (2024-2028) కార్యాచరణ ప్రణాళికను ఆవిష్కరించుకున్నాయి. భారత్, ఐరోపా సంఘం (ఈయూ) మధ్య సంబంధాలు మరింత మెరుగయ్యేందుకు పోలాండ్ దోహదపడుతుందని మోదీ ఆకాంక్షించారు. భారత్‌లో నిర్మిస్తున్న మెగా ఆహార పార్కుల్లో భాగస్వామ్య పక్షాలుగా చేరాలని ఆ దేశ కంపెనీలకు పిలుపునిచ్చారు. మేకిన్ ఇండియా, మేక్ ఫర్ వరల్డ్ కార్యక్రమాల్లోనూ పాలుపంచుకోవాలని ఆహ్వానించారు.



# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

(Continued from last week....)

## Parts of Speech

**81.Choose the sentence without present participle :**
1. He is interested in walking
2. Didn't you hear the dog walking?
3. We saw the man walking on the word
4. Walking fast, he caught the bus.

**82.Choose the sentence that indicates state of being :**
1. The book has many stories
2. We are learners
3. They do homework
4. I can play football

**83.Choose the sentence that indicates state of possession :**
1. The box contained old books
2. The students played games
3. They are friends
4. They are reading books

**84.The grammatical issue or reference to decide upon transitive and intransitive verbs is :**
1. Time 2. Tense
3. Object
4. Subject - verb agreement.

**85.I am a teacher. "Am" is not a/an :**
1. Main verb 2. Helping verb
3. Finite verb 4. Instransitive verb

**86.Choose the sentence with helping verb :**
1. They are doctors
2. They have a new house
3. She has eaten mangoes
4. All the above

**87.I am playing games. ("am" is not a/an :)**
1. Helping verb 2. Lexical verb
3. Finite verb 4. Auxilary verb

**88.Choose the sentence in which the word "MUCH" is used as an adjective :**
1. There is much sense in what he says
2. Much can't be said on this topic
3. Much of it is not true
4. Ravi is much healthier than Rajini

**89.Choose the correct sentence regarding the use of 'enough' as an adjective :**
1. We left early enough
2. I was trained enough for the game
3. This house is not big enough for us
4. We have enough food to last a weak.

**90.Choose the adverb that can't be used to express a habitual action :**
1. Often 2. Never
3. Yet 4. Always

**91.What! has she not eaten yet? (What - ?)**
1. Pronoun 2. Interjection
3. Adverb 4. Adjective


**92.India won the Asia cup. India won the ICC Men's Championship.**
Choose the expression that can link both the sentences :
1. Eithor...or... 2. Neither....nor
3. not only....but also....
4. As soon as...

**93.Choose the subordinate conjunction among the following :**
1. Since 2. So
3. and 4. Or

**94. Which of the following is not a coordinate conjunction :**
1. But 2. Yet
3. For 4. Because

**95.Venkatesh was teaching. Karthik was sleeping.**
Choose the word that links the two ideas :
1. When 2. While
3. Not only....but also....
4. because.

**96.While a great writer, he is great thinker. While - ?**




1. Adverb 2. Adjective
3. Conjunction 4. Preposition

**97.Choose the conjunction that can be used to write a complex sentence :**
1. Neither .....nor......
2. Either ........or.......
3. No sooner ...........than..........
4. Not only.........but also.............

**98.Choose the conjunction that can't be used to write a complex sentence**
1. Hardly..............when......
2. Scarcely..........when............
3. So..........that..........
4. Neither..........nor................

**99.Choose the sentence with conjunction :**
1. I have not seen him since last friday
2. I work as an SGT in Ananthapur
3. I don't smoke or drink
4. I do homework before dinner.

**100. Still waters run deep. (Still - ?, Waters - ?)**
1. Adjective, noun 2. Adverb, verb
3. Adjective, Verb
4.Adverb, Noun

## Language Skills

**101.Listening and reading are considered as ................... oriented skills.**
1. Process 2. Product
3. Both 1 and 2
4. None of the above.

**102.Product oriented skills :**
1. Speaking and reading
2. Listening and reading
3. Listening and writting
4. Speaking and writing

**103.Hearing is mere a ........... process of receiving sounds, where as listening is a ........... process.**
1. Physical, mental
2. Mental, Physical
3. Physical, Physical
4. Mental, Mental

**104.Who said : "We have two ears and only one tongue in order, that we may hear more and speak less"**
1. Mary Underwood
2. Diagenes Laertius
3. Brown and Yule
4. Christial Nutel

**105.Listening to listen :**
1. Purpose listening
2. Intentional listening
3. Passive listening
4. Active listening

**106.Brown and Yule classified talk as :**
1. Intractional and systematic
2. Transactional and Systematic
3. Interactional and transactional
4. Transactional and Casual

**107.Choose the correct pair :**
1. Listening to railway announcement - Listening for evaluation.
2. Preparing a dish by listening to a chef -Listening for instructions
3. Listening to a poem - Listening to follow directions.
4. Listening to railway announcement - Listening to solve problems.

**108.Choose the odd one out :**
1. bet - beat 2. Meat - meet
3. Sun-seen 4. Weak -wake

**109.Which of the following is NOT a minimal pair?**
1.Weak - week 2. Meat - meal
3. Sit - seat 4. Cut - Cute

**110.The two basic elements of spoken langage :**
1. Accuracy and clarity
2. Accuracy and fluency
3. Clarity and Fluency
4. Accuracy and Meaning

**111.Choose the factor that hampers the speed of reading :**
1. running the finger along the lines
2. Reading with eyes
3. Thinking while reading
4. Silent reading

**112.This is useful to improve reading speed :**
1. Reading word by word
2. Thinking while reading
3. Going back and forth during reading
4. Sub-voglization

**113.The following is NOT a technique of reading :**
1. Extensive reading 2. Skimming
3. Intensive reading 4. Scanning

**114.Reading for examination:**
1. Extensive reading
2. Intensive reading
3. Aloud reading 4. Silent reading

**115.Intensive reading is also known as ................... reading.**
1. In depth 2. In time
3. Invisible 4. Introductory.

**116.Graphic motor skills :**
1. Listening and reading
2. Reading and writing
3. Listening and Writing
4. Reading and speaking

**117.According to Francis Bacon, ............... makes an exact man.**
1. Listening 2. Speaking
3. Reading 4. Writing.


**118.The reading technique used to get the gist of any text in a short time is**
1. Skimming 2. Scanning
3. Intensive reading
4. Extensive reading

**119.For locating specific information in a text, the reading technique suitable is :**
1. Skimming 2. Intensive reading
3. Scanning 4. Extensive reading

**120.In alphabet method, the order of introduction is :**
1. Syllables, words, Sentences, Alphabet
2. Words, Syllables, Sentences, Alphabet
3. Alphabet, Syllables, Words, Sentences
4. Alphabet, Sentence, word, Syllable.

**ANSWERS**

81)1, 82)2, 83)1, 84)3, 85)2, 86)3, 87)2, 88)1, 89)4, 90)3, 91)2, 92)3, 93)1, 94)4, 95)2, 96)3, 97)3, 98)4, 99)3, 100)1, 101)1, 102)4, 103)1, 104)2, 105)4, 106)3, 107)2, 108)2, 109)3, 110)3, 111)1, 112)2, 113)1, 114)2, 115)1, 116)2, 117)4, 118)1, 119)3, 120)3



**Karthik Nitturu**
English Faculty
Anantapur

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

### మానవాభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ)

**ప్రాక్టీస్ బిట్స్ :**

**1. హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (హెచ్‌డిఐ) 2022 లో మొత్తం 193 దేశాలు ర్యాంక్ పొందాయి. వీటిలో మొదటి స్థానంలో ఉన్న దేశం ఏది?**

ఎ. స్విట్జర్లాండ్ బి. నార్వే
సి. ఐస్‌లాండ్ డి. డెన్మార్క్

జవాబు :ఎ

**2. హుమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ డెవలప్ చేసిన ఆర్థిక వేత్త ఎవరు?**

ఎ. జె.ఎం. కీన్స్ బి. గున్నార్ మిర్డాల్
సి. మహబూబ్ ఉల్-హక్
డి. అభిజిత్ వినాయక్ బెనర్జీ

జవాబు : సి

**3. లింగ అసమానత సూచిక ఎప్పుడు ప్రవేశపెట్ట బడింది?**

ఎ. 2005 బి. 1999
సి. 2008 డి. 2010

జవాబు : డి

**4. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం తాజాగా విడుదల చేసిన మానవాభివృద్ధి సూచీ 2022లో భారత్ ఎన్నవ స్థానంలో నిలిచింది?**

ఎ. 132 బి. 134 సి. 135 డి. 125

జవాబు : బి

**5. హ్యూమన్ డెవలప్‌మెంట్ రిపోర్టు 2023లో ఎవరు అత్యల్ప ర్యాంక్‌ని పొందారు?**

ఎ. ఆఫ్ఘనిస్తాన్ బి. కెన్యా
సి. నైజర్ డి. సోమాలియా

జవాబు : డి

**6. మానవాభివృద్ధి నివేదికను ఎవరు విడుదల చేసారు?**

ఎ. ప్రపంచ ఆర్థిక నివేదిక
బి. ఐక్యరాజ్యసమితి సి. ప్రపంచ బ్యాంకు
డి. యుఎన్‌సిటిఎడి

జవాబు : బి

**7. మానవాభివృద్ధి సూచికలో ఏ మూడు అంశాలు ఉపయోగించబడతాయి?**

ఎ. ఆయుర్ధాయం బి. అక్షరాస్యత
సి. జీవన ప్రమాణం డి. శిశుమరణాల రేటు
1.ఎ,బి 2. బి, సి,డి 3. ఎ,బి సి 4. సి,డి

జవాబు : 3

**8. మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎమ్‌పిఐ)ని ఎవరు విడుదల చేస్తారు?**

ఎ. ప్రపంచ బ్యాంకు
బి. ఆసియా అభివృద్ధి బ్యాంకు
సి. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ డి. యుఎన్‌డిపి

జవాబు : డి

**9. బహు పార్శ్వ పేదరిక సూచిక (ఎమ్‌పిఐ)ను పేదరికాన్ని కొలిచే ఒక కొత్త సాధనంగా ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?**

ఎ. 2008 బి. 2009
సి. 2010 డి. 2022

జవాబు: సి

✧ వివరణ : అత్యంత అనాగరిక వర్గాలు కోల్పోయిన అంశాలను విశదీకరించడానికి బహుపార్శ్వ పేదరిక సూచిక 2010 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. అనగా ఒకే సమయంలో బహుకారకాలను కోల్పో యిన కుటుంబాలను అధ్యయనం చేయడానికి ఈ సూచిక ఉపయోగపడుతుంది.

✧ భారిత సూచికలలో ఎవరైతే కనీసం 33% కోల్పోతారో వారిని బహుపార్శ్వ పేదలుగా పేర్కొంటారు. ఈ సూచికలో గల పది అంశాలు కింది విధంగా ఉన్నాయి. అవి

1. కొన్ని ఆస్తులను కలిగి ఉండడం
2. పోషకాహారం
3. శిశుమరణాల రేటు
4. త్రాగునీరు
5. పారిశుద్ధ్యం
6. గృహవసతి
7. విద్యుత్ వసతి
8. నాణ్యమైన వంటనూనె
9. చదువు
10. పాఠశాలలో పిల్లల నమోదు

**10. భౌతిక జీవన ప్రమాణ సూచికను రూపొందించిన వారు?**

ఎ. యం.డి. మోరిస్ బి. మహబూబ్ ఉల్-హక్
సి. అమర్త్యసేన్ డి. రికార్డో

జవాబు : ఎ

వివరణ :

✧ భౌతిక జీవన ప్రమాణ సూచిక (ఫిజికల్ క్వాలిటీ ఆఫ్ లైఫ్ ఇండెక్స్-పిక్యుఎల్ ఐ)ను 1979 సంవత్సరంలో యం.డి. మోరిస్ రూపొందించాడు. ఇతను మూడు అంశాలను తీసుకొని ఈ సూచికను అభివృద్ధి చేసాడు. అవి 1. ఆయుఃప్రమాణం 2) శిశు మరణాల రేటు, 3) అక్షరాస్యత రేటు.

✧ఆరోగ్యం, విద్య, త్రాగునీరు, ఆహారం, పారిశుద్ధ్యం లాంటి ప్రాథమిక అవసరాలకు ఈ సూచిక ప్రాతినిధ్యాన్ని వహిస్తుంది.

✧ఒక దేశ భౌతిక జీవన ప్రమాణ సూచిక విలువ పెరుగుతుండడం అనేది ఆ దేశ ప్రజల భౌతిక జీవనంలో నాణ్యత పెరిగినట్లుగా సూచిస్తుంది. అనగా ఆయుఃప్రమాణం పెరగడం, శిశుమరణాల రేటు తగ్గడం, అక్షరాస్యత పెరగడంను సూచిస్తుంది.




## మానవాభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ)

**11. వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్టు 2024 భారతదేశ ర్యాంక్ ఎంత ఉంది?**

ఎ. 126 బి. 132
సి. 134 డి. 139

జవాబు : ఎ

**12. ఆర్థిక స్వేచ్ఛా సూచీ 2023 ప్రకారం ఉన్నతస్థాయి ఆర్థిక స్థితిస్థాపకతను ప్రదర్శిస్తూ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్న దేశం ఏది?**

ఎ. స్విట్జర్లాండ్ బి. ఐర్లాండ్
సి. తైవాన్ డి. సింగపూర్

జవాబు : డి

**13. వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్టు 2024 నివేదిక ఆధారంగా ప్రపంచంలో అత్యంత సంతోషకరమైన దేశంగా ఏది ర్యాంక్ చేయబడింది?**

ఎ. ఫిన్లాండ్ బి. డెన్మార్క్
సి. ఐస్‌లాండ్ డి. స్వీడన్

జవాబు : ఎ

వివరణ :

✧వార్షిక వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్టు అనేది గాలప్, ఆక్స్‌ఫర్డ్ వెల్బీయింగ్ రీసెర్చ్ సెంటర్, యుఎన్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ సొల్యూషన్స్ నెట్‌వర్క్ మరియు వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్టు యొక్క ఎడిటోరియల్ బోర్డు భాగస్వామ్యం.

✧ప్రజల సంతోషం గురించిన వారి స్వంత అభిప్రాయాల ఆధారంగా అలాగే ఆర్థిక, సామాజిక అంశాల ఆధారంగా ఈ రిపోర్టు రూపొందించ బడుతుంది.

✧ఈ నివేదిక ఆరు కీలక అంశాలను పరిశీలిస్తుంది. అవి
1) ఆదాయం, 2) ఆరోగ్యం 3) స్వేచ్ఛ
4) సామాజిక మద్ధతు 5) దాతృత్వం మరియు
6) అవినీతిరహిత స్థితి.

✧ ఈ రిపోర్టు ప్రకారంగా నార్డిక్ దేశాలు టాప్ ర్యాంకింగ్స్‌లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. ఫిన్లాండ్ వరుసగా ఏడోసారి అగ్రస్థానంలో నిలిచింది.

✧ ఇతర మొదటి పదిస్థానాల్లో నిలిచిన దేశాలు : డెన్మార్క్, ఐస్‌లాండ్, స్వీడన్, ఇజ్రాయెల్, నెదర్లాండ్స్, నార్వే, లక్సెంబర్గ్, స్విట్జర్లాండ్ మరియు ఆస్ట్రేలియా.

✧ 15 మిలియన్ల కంటే ఎక్కువ జనాభా కలిగిన నెదర్లాండ్స్ మరియు ఆస్ట్రేలియా మాత్రమే మొదటి పది దేశాల్లో ఉన్నాయి.

✧ హ్యాపీనెస్ ఇండెక్స్‌లో గతేడాది మాదిరిగానే ఈ జాబితాలో భారత్ 126వ స్థానంలో ఉంది.

✧143 దేశాల్లో చేసిన సర్వే ఆధారంగా ఆఫ్ఘనిస్తాన్ చివరి స్థానంలో నిలి చింది. పాకిస్తాన్ 108వ స్థానంలో నిలిచింది.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

## విద్య, ఉద్యోగ సమాచారం



**గ్రామీణ డాక్ సేవక్ పోస్టుల ఫలితాలు**

దేశవ్యాప్తంగా లక్షలాది మంది అభ్యర్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పోస్టల్ శాఖలోని జీడీఎస్ పోస్టుల ఫలితాలు విడుదలయ్యాయి. వివిధ పోస్టల్ సర్కిళ్లలోని బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో 44,228 గ్రామీణ డాక్ సేవక్ పోస్టుల ఫలితాలను విడుదల చేశారు. మొత్తం పోస్టుల్లో ఆంధ్రప్రదేశ్ 1,355 పోస్టులు, తెలంగాణలో 981 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల తొలి జాబితాను పోస్టల్ శాఖ విడుదల చేసింది.

**పదో తరగతి మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక**

ఎలాంటి రాత పరీక్ష నిర్వహించకుండానే పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. తాజాగా విడుదల చేసిన తొలి జాబితాలో ఆంధ్రప్రదేశ్ నుంచి 1355 మందిని, తెలంగాణ రాష్ట్రం నుంచి 981 మందిని షార్ట్ లిస్ట్ చేశారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే అభ్యర్థులు.. దరఖాస్తుకు సంబంధించిన ఆన్‌లైన్ అప్లికేషన్, పుట్టిన తేదీ ధ్రువీకరణకు పదో తరగతి మార్కుల మెమో, 6 నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, అభ్యర్థి పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, దివ్యాంగులైతే దివ్యాంగ ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఇన్‌కం సర్టిఫికెట్, మెడికల్ సర్టిఫికెట్‌ను సిద్ధం చేసుకుని సెప్టెంబర్ 3వ తేదీలోపు సంబంధత కార్యాలయాల్లో ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాల్సి ఉంటుంది.

**తెలంగాణ గురుకుల పీఈటీ పోస్టుల ఎంపిక జాబితా వెల్లడి**

తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ-ప్రకటన నం. 16/2017) పోస్టులకు సంబంధించిన తుది ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 594 మంది అభ్యర్థులతో ప్రాథమిక ఎంపిక జాబితాను టీజీపీఎస్సీ ప్రకటించింది. టీజీపీఎస్సీ జారీ చేసిన నోటిఫికేషన్‌లోని నిబంధన 6-ఏ ప్రకారం ఎవరైనా అభ్యర్థులు పోస్టును స్వచ్ఛందంగా వదులుకునేందుకు అవకాశం ఇచ్చింది. అందుకు ఆగస్టు 22 నుంచి 24 వరకు రీలింక్వేష్‌మెంట్ సదుపాయం అధికారిక వెబ్‌సైట్‌లో కల్పించింది.

**టీజీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షల షెడ్యూల్ విడుదల.**

తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. రోజుకు రెండు సెషన్ల చొప్పున ఉదయం, మధ్యాహ్నం వేళల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపడుతున్నారు. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. ఆగస్టు 7, 8 తేదీల్లో పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అయితే.. డీఎస్సీ, గ్రూప్-2 పరీక్షల మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో పాలు కారణాల రిత్య ఇప్పటి వరకు మూడు సార్లు వాయిదా పడ్డాయి. దీంతో గ్రూప్-2 పరీక్షల కొత్త షెడ్యూల్‌ను కమిషన్ మరోమారు తాజాగా ప్రకటించింది.

**టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షల కొత్త షెడ్యూల్**

★డిసెంబర్ 15వ తేదీన ఉదయం 10 నుంచి 12:30 వరకు పేపర్-1
★డిసెంబర్ 15వ తేదీన మధ్యాహ్నం 3 నుంచి 5:30 వరకు పేపర్-2
★ డిసెంబర్ 16వ తేదీన ఉదయం 10 నుంచి 12:30 వరకు పేపర్-3
★ డిసెంబర్ 16వ తేదీన మధ్యాహ్నం 3 నుంచి 5:30 వరకు పేపర్-4

మొత్తం 18 విభాగాల్లో 783 పోస్టులతో టీజీపీఎస్సీ గత ఏడాది గ్రూప్ 2 ఉద్యోగ ప్రకటన జారీచేసిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు దరఖాస్తులు స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,51,943 మంది అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP FEBRUARY

(గత సంచిక తరువాయి....)

**43.** **ఇటీవల, ఏ సంగీత విద్వాంసుడు లక్ష్మీనారాయణ అంతర్జాతీయఅవార్డుతో సత్కరించబడ్డాడు?**
A. సంతోష్ నారాయణన్
B. ప్యారేలాల్ శర్మ
C. రెహమాన్ D. M. భట్

**44.** **ప్రపంచ బ్యాంకు యొక్క 'లాజిస్టిక్స్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ రిపోర్ట్ (2023)లో భారతదేశం ర్యాంక్ ఎంత?**
A. 38వ B. 36వ
C. 35వ D. 39వ

**45.** **ప్రతి సంవత్సరం ప్రపంచ పప్పు దినుసుల దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?**
A. 10 ఫిబ్రవరి B. 9 ఫిబ్రవరి
C. 8 ఫిబ్రవరి D. 11 ఫిబ్రవరి

**46.** **ఇటీవల వార్తల్లో కనిపించిన సునబేడ వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?**
A. ఒడిషా B. బీహార్
C. తమిళనాడు D. కేరళ

**47.** **ఇటీవల, వాతావరణ సూచనలను మెరుగు పరచడానికి మరియు వాతావరణ ప్రభావాలను అంచనా వేయడానికి భారతదేశానికి సంబంధించిన మొదటి ఎర్త్ సిస్టమ్ మోడల్‌ను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?**
A. నేషనల్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్కాస్టింగ్
B. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ?
C. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, న్యూఢిల్లీ
D. కొచ్చిన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ

**48.** **ఇటీవల వార్తల్లో కనిపించే ఫాస్ట్ టెలిస్కోప్‌ని ఏ దేశం అభివృద్ధి చేసింది?**
A. రష్యా B. USA
C. చైనా D. భారతదేశం

**49.** **"రోడ్ టు ప్యారిస్ 2024: ఛాంపియనింగ్ క్లీన్ స్పోర్ట్స్ అండ్ యూనిటింగ్ ఫర్ యాంటీ డోపింగ్" కాన్ఫరెన్స్ ఇటీవల ఏ సంస్థచే నిర్వహించబడింది?**
A. నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (NADA)
B. నేషనల్ ఫోరెన్సిక్స్ సైన్స్ యూనివర్సిటీ
C. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా
D. భారతదేశంలో జాతీయ క్రీడా సమాఖ్యలు

**50.** **సముద్రాలు మరియు వాతావరణాన్ని సర్వే చేయడానికి నాసా ఇటీవల ప్రయోగించిన ఉపగ్రహం పేరు ఏమిటి?**
A. నక్షత్రాలు-1 B. రోసాట్
C. పేస్ D. ఆస్ట్రో

**51.** **ఇటీవల వార్తల్లో కనిపించే నాజూల్ ల్యాండ్ ఏ రాష్ట్రంతో సంబంధం కలిగి ఉంది?**
A. ఉత్తరాఖండ్ B. హిమాచల్ ప్రదేశ్
C. గుజరాత్ D. హర్యానా

**52.** **వార్తల్లో కనిపించిన కవాల్ టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?**
A. మహారాష్ట్ర B. కర్ణాటక
C. తెలంగాణ D. కేరళ

**53.** **ఇటీవల వార్తల్లో కనిపించే 'దక్షిణ్ భారత్ సాంస్కృతిక కేంద్రం' భారతదేశంలోని ఏ నగరంలో స్థాపించ బడింది?**
A. హైదరాబాద్ B. చెన్నై
C. బెంగళూరు D. కొచ్చి

**54.** **ఇటీవల, UPI చెల్లింపు వ్యవస్థ ఏ రెండు దేశాల్లో ప్రారంభించబడింది?**
A. శ్రీలంక మరియు మారిషస్
B. ఆస్ట్రేలియా మరియు ఈజిప్ట్
C. చిలీ మరియు పెరూ
D. ఇరాన్ మరియు ఇజ్రాయెల్

**55.** **ఇటీవల వార్తల్లో కనిపించిన 'అలాస్కాపాక్స్' అంటే ఏమిటి?**
A. బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ B. వైరస్
C. ఫంగస్ D. హెల్మిన్స్

**56.** **ఇటీవల వార్తల్లో చూసిన బ్రూమేషన్ అంటే ఏమిటి?**
A. వెచ్చని నెలల్లో ఒక రకమైన సరీసృపాల నిద్రాణస్థితి
B. సాధారణంగా చల్లని నెలల్లో జరిగే సరీసృపాలలో నిద్రాణమైన కాలం?
C. వేట సమయంలో సరీసృపాలు చురుకుగా మరియు అప్రమత్తంగా ఉండే స్థితికి ఒక పదం
D. పర్యావరణ మార్పులకు అనుగుణంగా సరీసృపాలు తమ చర్మాన్ని తొలగించే ప్రక్రియ

**57.** **ఇటీవల వార్తల్లో కనిపిస్తున్న బోర్ టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?**
A. మహారాష్ట్ర B. గుజరాత్
C. రాజస్థాన్ D. కర్ణాటక

**58.** **GROW నివేదిక మరియు పోర్టల్, ఇటీవల వార్తల్లో కనిపించింది, కింది వాటిలో ఏది ప్రారంభించ బడింది?**
A. వ్యవసాయ మంత్రిత్వ శాఖ
B. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్
C. నీతి ఆయోగ్
D. టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ



**59.** **మధు బాబు పెన్షన్ యోజన ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ రాష్ట్రానికి సంబంధించినది?**
A. ఒడిషా B. బీహార్
C. మిజోరం D. హర్యానా

**60.** **గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేమ్‌వర్క్ ఫండ్ (GBFF) మొదటి కౌన్సిల్ సమావేశం ఎక్కడ జరిగింది?**
A. యునైటెడ్ స్టేట్స్ B. యునైటెడ్ కింగ్‌డమ్
C. రష్యా D. భారతదేశం

**61.** **ఇటీవల వార్తల్లో పేర్కొన్న 'ఇ-జాగృతి పోర్టల్' ప్రాథమిక లక్ష్యం ఏమిటి?**
A. వినియోగదారుల వివాద పరిష్కారాన్ని సులభతరం చేయడానికి
B. వ్యవసాయ పంటల గురించి అవగాహన కల్పించడం
C. చిన్న వ్యాపారాలకు రుణాలు అందించడానికి
D. మారుమూల ప్రాంతాలకు ఆరోగ్య సౌకర్యాలను అందించడం

**62.** **ఇటీవల వార్తల్లో చూసిన 'కుస్కుటా డాడర్' అంటే ఏమిటి?**
A. ఇన్వాసివ్ కలుపు B. చేప
C. వైరస్ D. స్పైడర్

**63.** **ఇటీవల, వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్ 2024లో AI పవర్డ్ గవర్నమెంట్ సర్వీసెస్ కోసం 9వ GovTech బహుమతిని గెలుచుకున్న దేశం ఏది?**
A. UAE B. భారతదేశం
C. ఖతార్ D. టర్కీ

**64.** **కాజి నేము (సిట్రస్/నిమ్మకాయ)ని ఏ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర ఫలంగా ప్రకటించింది?**
A. నాగాలాండ్ B. మణిపూర్
C. అస్సాం D. సిక్కిం

**65.** **Nua-O స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్,ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ రాష్ట్రంతో అనుబంధించ బడింది?**
A. గుజరాత్ B. ఆంధ్రప్రదేశ్
C. ఒడిషా D. బీహార్

**66.** **ఇటీవల, యుపి ప్రభుత్వం విపత్తు నిర్వహణను మెరుగుపరచడానికి ఏ సంస్థతో కలిసి పనిచేసింది?**
A. రూర్కీ B. కాన్పూర్
C. గౌహతి D. బాంబే

**67.** **ఇటీవల, కింది ఏ రంగాల్లో గ్రీన్ హైడ్రోజన్‌ను ఉపయోగించేందుకు పైలట్ ప్రోగ్రామ్‌లను ప్రారం భించడానికి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది?**
A. ఉక్కు రంగం B. రవాణా రంగం
C. పారిశ్రామిక రంగం D. షిప్పింగ్ రంగం

**68.** **ఇటీవల వార్తల్లో కనిపించిన కాస్సిని-హ్యూజెన్స్ మిషన్ యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?**
A. గ్రహశకలాల కూర్పును విశ్లేషించడం
B. బ్లాక్ హోల్స్ గురించి అన్వేషించడం
C. శని యొక్క వాతావరణం మరియు చంద్రులను పరిశోధించడం
D. ఎక్సోప్లానెట్‌ల కోసం శోధిస్తోంది

**69.** **పురావస్తు శాస్త్రవేత్తలు ఇటీవల ఏ రాష్ట్రంలో ఎనిమిదో శతాబ్దానికి చెందిన 'కొట్రవై శిల్పాన్ని' కనుగొన్నారు?**
A. గుజరాత్ B. ఆంధ్రప్రదేశ్
C. తమిళనాడు D. కేరళ

**70.** **Attemsostreptus leptoptilos, ఇటీవల వార్తల్లో కనిపించింది, కింది వాటిలో ఏ జాతికి చెందినది?**
A. మిల్లిపేడ్ B. పాము
C. ఇన్వాసివ్ ప్లాంట్ D. చేప

**71.** **ఇటీవల వార్తల్లో కనిపిస్తున్న కన్హా టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?**
A. మధ్యప్రదేశ్ B. ఉత్తర ప్రదేశ్
C. కర్ణాటక D. ఒడిషా

**72.** **16వ వరల్డ్ సోషల్ ఫోరమ్ 2024 సమావేశం ఎక్కడ జరిగింది?**
A. భూటాన్ B. న్యూఢిల్లీ
C. ఖాట్మండు D. బంగ్లాదేశ్

**73.** **ముఖ్యమంత్రి కన్యా సుమంగళ యోజన, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ రాష్ట్రానికి చెందినది?**
A. జార?ండ్ B. హర్యానా
C. రాజస్థాన్ D. ఉత్తర ప్రదేశ్

**74.** **ఇటీవల, ఏ బ్యాంక్ బెస్ట్ టెక్నాలజీ బ్యాంక్ ఆఫ్ ది ఇయర్ అవార్డు టైటిల్‌ను కైవసం చేసుకుంది?**
A. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
B. సౌత్ ఇండియన్ బ్యాంక్
C. బ్యాంక్
D. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

**75.** **ఇటీవల, మధ్యప్రాచ్యంలో 'డ్రీమ్ ఆఫ్ ద డెసర్ట్' రైలును ఏ దేశం ప్రారంభిస్తోంది?**
A. సౌదీ అరేబియా B. ఇరాక్
C. ఇరాన్ D. ఒమన్

**76.** **ఇటీవల వార్తల్లో చూసిన పండారం భూమి ఏ రాష్ట్రం/యూటీలో ఉంది?**
A. లక్షద్వీప్ B. తమిళనాడు
C. పుదుచ్చేరి D. ఆంధ్రప్రదేశ్

**77.** **ఒడిషాలోని ఏ సరస్సులో ఇటీవల పరిశోధకులు కొత్త జాతి సముద్రపు యాంఫిపోడ్‌ను కనుగొన్నారు?**
A. తంపారా సరస్సు
B. కంజియా సరస్సు
C. చిలికా సరస్సు?
D. సార్ సరస్సు

**78.** **11వ అంతర్జాతీయ పప్పెట్ ఫెస్టివల్ ఎక్కడ ప్రారంభించబడింది?**
A. న్యూఢిల్లీ B. చండీగఢ్
C. భోపాల్ D. చెన్నై

**79.** **ఓపెన్ సోర్స్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పంచుకోవడం కోసం భారతదేశం ఏ దేశంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది?**
A. కొలంబియా B. చిలీ
C. బ్రెజిల్ D. గయానా

**80.** **గ్లోబల్ టూరిజం రెసిలెన్స్ డేగా ఏ రోజును జరుపుకుంటారు?**
A. 17 ఫిబ్రవరి B. 18 ఫిబ్రవరి
C. 19 ఫిబ్రవరి D. 20 ఫిబ్రవరి

**81.** **ఇటీవల వార్తల్లో కనిపించే మెల్‌ఘాట్ టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?**
A. గుజరాత్ B. మహారాష్ట్ర
C. కర్ణాటక D. కేరళ

**82.** **ఇటీవల, ప్రపంచంలోని మొట్టమొదటి చెక్క ఉపగ్రహాన్ని ప్రయోగించడానికి NASA మరియు ఏ దేశ అంతరిక్ష సంస్థ చేరాయి?**
A. జపాన్ B. రష్యా
C. భారతదేశం D. UK

**83.** **ఇటీవల వార్తల్లో కనిపించే సోమినసాయి పండుగ ఏ దేశానికి సంబంధించినది?**
A. ఈజిప్ట్ B. వియత్నాం
C. జపాన్ D. చైనా

**84.** **మొదటి 'చైల్డ్ ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్' ఎక్కడ ప్రారంభించబడింది?**
A. మహారాష్ట్ర B. గుజరాత్
C. ఉత్తర ప్రదేశ D. ఒడిషా

**85.** **ఇటీవల, సహకారాన్నిపెంపొందించడానికి ఏ దేశ పార్లమెంట్‌క్వాడ్ బిల్లును ఆమోదించింది?**
A. యునైటెడ్ స్టేట్స్
B. భారతదేశం
C. ఆస్ట్రేలియా D. జపాన్

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 43)B | 44)A | 45)A | 46)A | 47)B |
| 48)C | 49)A | 50)C | 51)A | 52)C |
| 53)A | 54)A | 55)B | 56)B | 57)A |
| 58)C | 59)A | 60)A | 61)A | 62)A |
| 63)B | 64)C | 65)C | 66)A | 67)B |
| 68)C | 69)C | 70)A | 71)A | 72)C |
| 73)D | 74)B | 75)A | 76)A | 77)C |
| 78)B | 79)A | 80)A | | |
| 81)B | 82)A | 83)C | | |
| 84)A | 85)A | | | |



Dr. P. Harish, Director
Perfect Academy,
Hyderabad

# డియస్సీ టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



## గ్రహణాలు

**సూర్యగ్రహణం :**

- ఇది అమావాస్య రోజున ఏర్పడుతుంది.
- సూర్యునికి భూమికి మధ్యగా చంద్రుడు అడ్డురావడం వలన సూర్యగ్రహణం ఏర్పడుతుంది.
- సూర్యుడు, చంద్రుడు, భూమి ఒకే సరళరేఖ (తలం)పైకి రావడం వలన సూర్యగ్రహణం ఏర్పడుతుంది.
- సూర్యగ్రహణం రోజున భూమి పైన ఏర్పడే చీకటి ప్రాంతంను ప్రచ్ఛాయ (ఆంబ్రా) అంటారు.
- ప్రచ్ఛాయ చుట్టూ ఉండే వెలుతురు ప్రాంతంను పాక్షిక ఛాయగా పిలుస్తాం (పెనెమ్బ్రా).

చంద్ర గ్రహణం :

- ఇది పౌర్ణమి రోజున ఏర్పడుతుంది.
- సూర్యునికి, చంద్రునికి మధ్యగా భూమి అడ్డురావడం వలన చంద్రగ్రహణం ఏర్పడుతుంది.
- సూర్యుడు, భూమి, చంద్రుడు ఒకే తలంపై రావడం వలన ఏర్పడుతుంది.
- ప్రతి అమావాస్య, పౌర్ణమి రోజులలో గ్రహణాలు ఏర్పడక పోవడానికి ప్రధాన నగరం చంద్రుని అక్షం, భూ అక్షానికి $5^0 9^1$ వ్యత్యాసం ఉంటుంది.
- ఒక సంవత్సర కాలంలో 7 గ్రహణాలు ఏర్పడుతాయి. (4 సూ.గ్ర మరియు 3 చం.గ్ర) లేదా (3 సూ.గ్ర మరియు 4 చం.గ్ర)
- ఒక ప్రాంతంలో ఏర్పడిన గ్రహణం మరలా తిరిగి అదే ప్రదేశంలో ఏర్పడటానికి పట్టే కాలం 18 సం. 10 రోజులు.

**బ్లూమూన్ :** ఒకే నెలలో ఏర్పడే రెండప పౌర్ణమి

**బ్లాక్ మూన్ :** ఒకే నెలలో అరుదుగా ఏర్పడే రెండవ అమావాస్య.


**సూపర్ మూన్ :** చంద్రుని స్థితి పెరోజీ కన్నా భూమికి ఇంకా దగ్గరగా రావడంను సూపర్‌మూన్‌గా పిలుస్తాం.

- ఈ రోజున చంద్రుని పరిమాణం చాలా పెద్దదిగా హై బ్రైట్‌గా ఉంటుంది.

**గ్రహణాలు : నమూనా ప్రశ్నలు**

**1. క్రింది వాటిని పరిశీలించండి.**

ప్రతిపాదన (ఎ) : సూర్యగ్రహణం అమావాస్య రోజున




ఏర్పడుతుంది.

కారణం (ఆర్) : సూర్యుడు, చంద్రుడు, భూమి ఒకే సరళరేఖపైకి రావడం వలన.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**2. ఒకే నెలలో ఏర్పడే రెండవ పౌర్ణమిని ఏమంటారు?**

1. బ్లాక్ మూన్ 2. బ్లూమూన్
3. సూపర్ మూన్ 4. రెడ్ మూన్

**3. ఒకే నెలలో అరుదుగా ఏర్పడే రెండవ అమావాస్యను ఏమంటారు?**

1. బ్లాక్ మూన్ 2. బ్లూమూన్
3. సూపర్ మూన్ 4. రెడ్ మూన్

**4. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) : చంద్రగ్రహణం పౌర్ణమి రోజున ఏర్పడుతుంది.

కారణం (ఆర్) : సూర్యుడు, భూమి, చంద్రుడు ఒకే తలంపై రావడం వలన

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**5. క్రింది వాక్యలను పరిశీలింపుము**

ఎ. సూర్యగ్రహణం రోజున భూమి పై ఏర్పడే చీకటి ప్రాంతం - ప్రచ్ఛాయ

బి. ప్రచ్ఛాయ చుట్టూ ఉండే వెలుతురు ప్రాంతంను పాక్షిక ఛాయగా పిలుస్తాం.

సి. సూర్యగ్రహణం పగటి సమయంలో ఏర్పడుతుంది.

డి. చంద్రగ్రహణం రాత్రి సమయంలో ఏర్పడుతుంది.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**6. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.**

ఎ. చంద్రుడిపై నుండి భూమిని చూసినపుడు భూమి నీలి చందమామలా కనిపిస్తుంది.

బి. భూమి మీద అధిక భాగంలో మహాసముద్రాలు ఆవరించి ఉండటం.

1. (ఎ) నిజం, (బి) తప్పు
2. (ఎ) తప్పు, (బి) నిజం
3. (ఎ) మరియు (బి) నిజం
4. (ఎ) మరియు (బి)బి తప్పు.

**7. క్రింది వాటిని పరిశీలింపుము.**

ప్రతిపాదన (ఎ) : ప్రతి అమావాస్య, పౌర్ణమి రోజులలో గ్రహణాలు ఏర్పడక పోవటానికి

కారణం (ఆర్) : చంద్రుని అక్షం, భూ అక్షానికి 5091 వ్యత్యాసం ఉండడం.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**8. ఒక సం. కాలంలో ఎన్ని గ్రహణాలు ఏర్పడుతాయి.**

ఎ. 4 సూర్యగ్రహణాలు + 3 చంద్రగ్రహణాలు

బి. 3 సూర్యగ్రహణాలు + 4 చంద్రగ్రహణాలు

సి. 4 సూర్యగ్రహణాలు + 4 చంద్రగ్రహణాలు

డి. 3 సూర్యగ్రహణాలు + 3 చంద్రగ్రహణాలు

1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. సి మాత్రమే 4. సి మరియు డి

**9. ఒక ప్రాంతంలో ఏర్పడిన గ్రహణం మరలా తిరిగి అదే వరుస క్రమంలో ఏర్పడటానికి పట్టే కాలం**

1. 10 సం.లు 2. 18 సం.లు
3. 15 సం.లు 10 రోజులు
4. 18 సం.ల 10 రోజులు

**10. 2023 సం.లో చివరిసారిగా బ్లూమూన్ ఎప్పుడు ఏర్పడింది?**

1. ఆగస్టు 31 2. ఆగస్టు 02
3. ఆగస్టు 16 4. ఆగస్టు 26

**జవాబులు :**

1)1, 2)2, 3)3, 4)1, 5)4, 6)3, 7)1, 8)2, 9)4, 10)1



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING CODING-DECODING

**1. SPECIAL written as 65 in a certain code language. What will CONNECT be coded as?**


A) 70 B) 64
C) 32 D) 74

Ans. : SPECIAL -->
S+P+E+C+I+A+L
19+16+5+3+9+1+12
SPECIAL = 65
Sum of the place value of each alphabet in the alphabetical order.
Similarly
Connect --> C+O+N+N+E+C+T
3+15+14+14+5+3+20
CONNECT = 74
Answer (D) = 74

**2. In a certain code language EASY is written as 5117. In the same code language, how will BEAM be written as?**

A) 2514 B) 4512
C) 2563 D) 4579

Ans. : EASY -->
"E" is the 5th alphabet in the series.
"A" is the first alphabet in the series.
"S" is the 19th alphabet in the series.
"Y" is the 25th alphabet in the series.
Hence, EASY = 5+1+19+25
=5+1+1+9+2+5
=5+1+10+7
=5+1+1+0+7
=5117
Similarly
BEAM -->
"B" is the second alphabet in the series.
"E" is the 5th alphabet in the series.
"A" is the first alphabet in the series.
"M" is the 13th alphabet in the series.
Hence, BEAM = 2+5+1+13




=2+5+1+1+3
=2+5+1+4
=2514
Ans. : (A) = 2514

**3. In a certain code language ISSUE is written as 341145. In the same code language, what will be the code for DATES ?**


A) 4567
B) 340045
C) 4120519
D) 7600

Ans. : From the above data,
ISSUE -->
I S S U E
9 19 19 21 5
Multiplying the place value of each alphabet in the above series
= 9x19x19x21x5
= 341145
similarly : DATES -->
D A T E S
4 1 20 5 19
multiplying the place value of each alphabet in the above series
DATES ---> 4x1x20x5x19 =7600
Ans : (D) = 7600

**4. If in a certain code language, STUDENT is written as RSTEDMS , then how would TEACHER would be coded?**

A) SZZDGEQ
B) SZDDGEQ
C) SDZDGDQ
D) SDZCGDQ

Ans : From the given data ,
STUDENT
S = 19-1 = 18 --> R
T = 20-1 = 19 --> S
U = 21-1 = 20 --> T
D = 4+1 = 5 --> E
E = 5-1 = 4 --> D
N = 14-1 = 13 --> M
T = 20-1 = 19 --> S
Similarly...... TEACHER :
T =20-1 = 19 --> S
E = 5-1 = 4 --> D
A =1-1 = 0 --> Z
C = 3+1 = 4 --> D
H = 8-1 = 7 --> G
E = 5-1 = 4 --> D
R = 18-1 = 17 --> Q
Ans : (C) = SDZDGDQ



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం


**ఆగస్టు 19 - ఆగస్టు 25**

- యూరప్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పోలండ్, ఉక్రెయిన్ దేశాల్లో పర్యటించారు. దాదాపు 45 ఏళ్ల తర్వాత..మళ్లీ భారత ప్రధాని పోలండ్‌లో పర్యటంచారు. భారత్-పోలండ్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు అవుతున్న సందర్భంగా, ఇరు దేశాల నేతల మధ్య కీలక చర్చలు జరిగాయి. ఆగస్టు 23న ప్రధాని మోదీ ట్రెయిన్ ఫోర్స్ వన్'లో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు వెళతారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత ప్రధాని మోదీ ఉక్రెయిన్‌కు వెళ్లటం ఇదే తొలిసారి.
- అమెరికాలోని టెక్సాస్‌లో హూస్టన్ సమీపంలో 90 అడుగుల భారీ హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.
- లెబనాన్‌లోని హెజ్బొల్లా మిలిటెంట్ గ్రూపు, ఇజ్రాయెల్ పరస్పర దాడులతో ఈ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.
- బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలు వచ్చినందున, భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్‌తో పాటు మరో వ్యోమగామి బారీ విల్‌మోర్‌ను ఫిబ్రవరిలో తీసుకువస్తామని, అప్పటి వరకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే వీరు ఉంటారని నాసా ప్రకటించింది.
- 1991లో సోవియేట్ యూనియన్ నుంచి ఉక్రెయిన్ స్వాతంత్ర్యం పొందింది. ఆ నాటి నుంచి ఇప్పటి వరకు ఉక్రెయిన్ వెళ్లిన భారత తొలి ప్రధానిగా మోదీ రికార్డు సృష్టించారు. ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీతో మోదీ సమావేశమయ్యారు.
- అమెరికా ఎన్నికలలో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా కమలా హ్యారిస్ నామినేషన్ ఆమోదించారు.
- బోట్స్‌వానాలోని సుప్రసిద్ధ వజ్రాల గని కరోవేలో 2,492 క్యారెట్ల భారీ వజ్రం దొరికింది.
- ప్రపంచంలోనే అత్యంత వృద్ధ మహిళగా భావిస్తున్న స్పెయిన్‌కు చెందిన మరియా బ్రన్‌యాస్ (117) కన్నుమూశారు.
- బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు పాకిస్థాన్‌పై చారిత్రాత్మక విజయాన్ని నమోదుచేసింది. రావల్పిండి వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన తొలి టెస్టులో బంగ్లాదేశ్ 10 వికెట్ల తేడాతో గెలిచచింది.

## రాష్ట్రీయం

**ఆగస్టు 19 - ఆగస్టు 25**

- విద్యాశాఖలో అమలవుతున్న ప్రభుత్వ పథకాల పేర్లను మారుస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అమ్మఒడి పథకం పేరును 'తల్లికి వందనం', విద్యాకానుక పథకం పేరును ' సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర'గా మార్చింది. గోరుముద్ద పథకం పేరును 'డొక్క సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా , నాడు-నేడు పథకం పేరును 'మన బడి, మన భవిష్యత్‌గా మార్చింది. స్వేచ్ఛ పథకం పేరును బాలికా రక్షగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆణిముత్యాలు పథకం పేరును 'అబ్దుల్ కలామ్ ప్రతిభా పురస్కారంగా నామకరణం చేసింది.
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్‌ను బీజేపీ అధిష్ఠానం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జీలుగా నియమించింది.
- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారుగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది.
- ఆసియా సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో తన్వి పత్రి చాంపియన్‌గా నిలిచింది






## జాతీయం

**ఆగస్టు 19 - ఆగస్టు 25**

- విజ్ఞాన్ ధార పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఐటీశాఖ అమలు చేస్తున్న మూడు పథకాలను విలీనం చేసి 'విజ్ఞాన్ ధార' పేరుతో కొత్త పథకం తీసుకొచ్చింది. 2021-22 నుంచి 2025-26 మధ్య రూ.10,579 కోట్ల వ్యయంతో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ పథకం కింద 11వ, 12వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, యూజీ, పీజీ, పీహెచ్‌డీ, పోస్ట్ డాక్టరల్ రిసెర్చ్ విద్యార్థులకు ఫెలోషిప్‌లు అందిస్తారు.
- 2026 మార్చినాటికి నక్సల్ హింస నుంచి దేశానికి విముక్తి కల్పిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.
- భారత్‌లో తొలి పునర్వినియోగ హైబ్రిడ్ రాకెట్ 'రుమీ-2024'ను తమిళనాడు స్టార్టప్ కంపెనీ 'స్పేస్ జోన్ ఇండియా' విజయవంతంగా ప్రయోగించింది.
- జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో 88 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.
- దేశంలో అత్యధిక జనాధరణ కలిగిన ముఖ్యమంత్రి ఎవరనే అంశంపై ఇండియా టుడే వార్తా సంస్థ మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వే చేపట్టింది. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ టాప్ ప్లేస్‌లో ఉన్నారు.



రెండో స్థానంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మూడో స్థానంలో పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ, తమిళనాడు సీఎం స్టాలిన్ నాలుగో స్థానం, ఏపీ సీఎం చంద్రబాబు ఐదో స్థానంలో ఉన్నారు.
- చంద్రుడి ఉపరితలం మొత్తం ఒకప్పుడు శిలాద్రవ సముద్రమే అనే వాదనను ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 డాటా ధ్రువీకరించింది.
- ప్రఖ్యాత బయోకెమిస్ట్, బెంగుళూరు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ మాజీ డైరెక్టర్ గోవిందరాజన్ పద్మనాభన్‌ను విజ్ఞాన రత్న అవార్డుతో సత్కరించారు. రాష్ట్రపతిభవన్‌లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఈ పురస్కారాన్ని అందజేశారు.
- భారత్ నుంచి పారిపోయి మలేషియాలో ఆశ్రయం పొందుతున్న వివాదాస్పద మత బోధకుడు జకీర్ నాయక్ అప్పగింతకు మలేసియా ఆమోదం తెలిపింది.
- చంద్రుడిపై ప్రయోగాలకు సంబంధించి తదుపరి చేపట్టబోయే చంద్రయాన్-4, 5 మిషన్ల రూపకల్పన పూర్తయిందని, ప్రభుత్వ అనుమతి తీసుకొనే ప్రక్రియలో ఉన్నామని ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు.
- 2022, 2023కు సంబంధించి జాతీయ లతా మంగేష్కర్ అవార్డుకు వరుసగా ప్రముఖ సంగీత కారుడు ఉత్తమ్ సింగ్, గాయని కేఎస్ చిత్ర ఎంపికయ్యారు.
- భారత సైన్యం మాజీ చీఫ్ జనరల్ సుందరరాజన్ పద్మనాభన్ (83) కన్నుమూశారు.
- జలాంతర్గామి విధ్వంసక వ్యవస్థను భారత్‌కు విక్రయించేందుకు అమెరికా విదేశాంగమంత్రి బ్లింకెన్ ఆమోదం తెలిపారు.
- లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) చీఫ్‌గా చిరాగ్ పాశ్వాన్ తిరిగి ఎన్నికయ్యారు.
- ఉద్యోగుల కోసం కేంద్ర ప్రభుత్వం యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యూపీఎస్) పేరుతో కొత్త పింఛన్ పథకాన్ని ప్రకటించింది. దీని ప్రకారం ఉద్యోగి తన పదవీ విరమణకు ముందు 12 నెలల్లో అందుకున్న బేసిక్ పే సగటులో 50 శాతం కచ్చితంగా పింఛన్ రూపంలో అందుతుంది.

---

## విద్య, ఉద్యోగ సమాచారం




**తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కౌన్సెలింగ్**

తెలంగాణలో ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ సీట్ల భర్తీకి సంబంధించి సెప్టెంబరు 1వ తేదీ నుంచి ఐసెట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి వెల్లడించింది. మొత్తం రెండు విడతల్లో కౌన్సెలింగ్ జరగనుంది. సెప్టెంబరు 1 నుంచి సెప్టెంబరు 17వ తేదీ వరకు తొలి విడత, సెప్టెంబరు 20 నుంచి సెప్టెంబరు 28వ తేదీ వరకు చివరి విడత కౌన్సెలింగ్ జరగనుంది. సెప్టెంబరు 27న పూర్తిస్థాయి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

**తెలంగాణ ఐసెట్ 2024 తొలి విడత షెడ్యూల్ ..**

- సెప్టెంబరు 1 నుంచి 8 వరకు ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్.
- సెప్టెంబరు 3 నుంచి 9వ తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన
- సెప్టెంబరు 4 నుంచి 11వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదు
- సెప్టెంబరు 14వ తేదీన సీట్ల కేటాయింపు ఫలితాలు విడుదల
- సెప్టెంబరు 14 నుంచి 17వ తేదీ వరకు ట్యూషన్ ఫీజు చెల్లింపు, ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.

**నీట్ పీజీ 2024 ఫలితాలు విడుదల..**

నీట్ పీజీ-2024 పరీక్ష ఫలితాలు ఆగస్టు 23 విడుదలైనాయి. దేశవ్యాప్తంగా ఆగస్టు 11న రెండు షిఫ్టుల్లో నీట్ పీజీ పరీక్ష నిర్వహించారు. ఈ ర్యాంకుల ద్వారా 2024 - 25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎండీ, ఎంఎస్, డీఎన్‌బీ, డిప్లొమా పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 50 పర్సంటైల్, జనరల్- పీడబ్ల్యూబీడీ వారికి 45 పర్సంటైల్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, పీడబ్ల్యూబీడీ వారికి 40 పర్సంటైల్ క్వాలిఫైయింగ్ మార్కులు గా నిర్ణయించారు ఆగస్టు 30 నుంచి స్కోర్ కార్డులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు.

**యూపీఎస్సీ రివైజ్డ్ షెడ్యూల్**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) 2025 సంవత్సరానికి సంబంధించి నిర్వహించే వార్షిక పరీక్షల రివైజ్డ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ ఎగ్జామ్‌కు వచ్చే ఏడాది జనవరి 22న నోటిఫికేషన్ విడుదల కానుంది. సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఫిబ్రవరి 11వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది.




మే 25న ప్రిలిమ్స్, ఆగస్టు 22వ తేదీన మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి. ఇతర పరీక్షలకు సంబంధించిన నోటిఫికేషన్, పరీక్ష తేదీల వివరాలను వార్షిక షెడ్యూల్ లో పేర్కొన్నారు.

**యూపీఎస్సీ 2025 రివైజ్డ్ పరీక్షల షెడ్యూల్ ..**

- సివిల్ సర్వీసెస్(ప్రిలిమ్స్), ఐఎఫ్ఎస్(ప్రిలిమ్స్) ఎగ్జామ్ మే 25, 2025
- ఎన్‌డీఏ అండ్ ఎన్‌ఏ, సీడీఎస్ ఎగ్జామ్(1) ఏప్రిల్ 13, 2025.
- ఇంజినీరింగ్ సర్వీసెస్(ప్రిలిమ్స్) ఎగ్జామ్ ఫిబ్రవరి 09, 2025.
- కంబైన్డ్ జియో-సైంటిస్ట్ (ప్రిలిమ్స్) ఫిబ్రవరి 09, 2025.
- సీఐఎస్ఎఫ్ ఏసీ(ఈఎక్స్ఈ) ఎల్‌డీసీఈ పరీక్ష మార్చి 09, 2025.
- ఐఈఎస్/ ఐఎస్ఎస్ ఎగ్జామ్ జూన్ 20, 2025.
- కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామ్ జులై 20, 2025.
- సీఏపీఎఫ్(ఏసీ) ఎగ్జామ్ ఆగస్టు 03, 2025
- ఎన్‌డీఏ అండ్ ఎన్‌ఏ, సీడీఎస్ ఎగ్జామ్(2) సెప్టెంబర్ 14, 2025.
- ఎస్‌వో/ స్టెనో(జీడీ-బి/జీడీ-1) ఎల్‌డీసీఈ డిసెంబర్ 13, 2025.

**తెలంగాణ పీఈసెట్ 2024 తొలి విడత సీట్ల కేటాయింపు పూర్తి**

తెలంగాణ పీఈసెట్ 2024 తొలి విడత కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు పూర్తైంది. బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (బీపీఎడ్)లో 1437 సీట్లకు గానూ 600 మంది, డీపీఎడ్‌లో 300 సీట్లకు గానూ 153 మంది ప్రవేశాలు పొందారు. సీట్లు పొందిన వారు ఆగస్టు 28వ తేదీలోపు ఫీజు చెల్లించి ఆయా కాలేజీల్లో రిపోర్ట్ చేయాలి. ఆగస్టు 27 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి.

**డిగ్రీ, పీజీ కోర్సులలో ప్రవేశాలు**

డా.బీ.ఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ, పీజీ కోర్సులో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. 2024-25 విద్యాసంవత్సరంలో అడ్మిషన్లు పొందడానికి ఆగస్టు 31 చివరి తేదీ. సమాచారం కోసం 7382929570/ 580, 040-23680222/ 333/444/555, 18005 990101 నంబరులను సంప్రదించవచ్చు. https://braou.ac.in లోనూ సంప్రదించవచ్చు.

**ఆంధ్రప్రదేశ్ 10వ తరగతి మోడల్ ప్రశ్నపత్రాలు విడుదల**

ఆంధ్రప్రదేశ్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి పరీక్షల మోడల్ ప్రశ్నపత్రాలను విద్యా శాఖ విడుదల చేసింది. మోడల్ ప్రశ్నపత్రాలతో పాటు బ్లూ ప్రింట్, మార్కుల వెయిటేజీ అంశాలను సబ్జెక్టుల వారీగా ప్రకటించింది. సబ్జెక్టుల వారీగా మోడల్ కొశ్చన్ పేపర్లు డౌన్‌లోడ్ చేసుకోవడానికి https://bse.ap.gov.in/subject_wise_model_paper_25.htm క్లిక్ చేయండి.

**తెలంగాణ డీఎస్సీ రిజల్ట్స్ మరింత ఆలస్యం..?**

డీఎస్సీ ప్రాథమిక 'కీ'పై దాదాపు 28,500 అభ్యంతరాలు వచ్చినట్టు విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఫలితాలు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది.